**Lang. Code : 18**

# AAT-20-I

**प्रश्न-पत्र I / PAPER I**

**तेलुगु भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग IV & V / PART IV & V**

**परीक्षा पुस्तिका संकेत**
**Test Booklet Code**

**I**

**परीक्षा पुस्तिका संख्या**
**Test Booklet No.**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **I**. यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा I - (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा II - (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **I**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :
अनुक्रमांक : (अंकों में) ____________________
Roll Number : in figures
: (शब्दों में) ____________________
: in words
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :
परीक्षार्थी के हस्ताक्षर : ____________ निरीक्षक के हस्ताक्षर : ____________
Candidate's Signature : Invigilator's Signature :
Facsimile signature stamp of
Centre Superintendent ____________________

I

**Lang. Code : 18**

# AAT-20-I

పరీక్ష పుస్తక సంకేతం

**I**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

**ప్రశ్న పత్రం I**
**తెలుగు భాష సప్లిమెంట్**
**భాగము IV మరియు V**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **I.** జవాబు పత్రాలలో సైడ్-2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :
   భాగం IV : భాష I – (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)
   భాగం V : భాష II – (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రంపేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని (ప్రశ్న సంఖ్య 91-120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120],** if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

## భాగము – IV

## భాష –I

## తెలుగు

**అభ్యర్థులు తెలుగును భాష – I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతానికి రూపు రేఖలు దిద్ది నలుబదేండ్లు సాగిన నిరంతరాందోళనాంతరం, స్వతంత్ర భారతంలో ప్రప్రథమంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకొని, సూత్రబద్ధమైన భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్విభజనకు మనదేశంలో మార్గదర్శకులైనవారు ఆంధ్రులు. ఈ ఆంధ్ర రాష్ట్రాందోళనను స్థూలంగా ఈ విధంగా విభజించవచ్చును :

1900-1912 వరకు భావనాదశ, 1913-1920 వరకు ప్రచారదశ; 1920-1935 వరకు స్వరాజ్య మహోద్యమాల సందర్భంగా స్వరాష్ట్ర వాంఛ మరుగున పడినదశ; 1936-1947 వరకు కాంగ్రెస్ శాసనసభా ప్రవేశానంతరం, రాష్ట్ర తీర్మాన అమోదదశ; 1947-1953 వరకు ఉపవాస దీక్షలు, రాష్ట్రాందోళన త్రీవస్థాయికి చేరుకున్న దశ; 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, 1956లో ఆంధ్ర-తెలంగాణాల సంలీనంతో 'ఆంధ్రప్రదేశ్' అవతరణ; అనంతరం జరిగిన ప్రాంతీయ, వేర్పాటు ఆందోళనల పరిణామాలు-రాష్ట్ర సమైక్యతా పరిరక్షణ ఇవీ ముఖ్య ఘట్టాలు. ఈ ఆంధ్రోద్యమానికి సంబంధించిన సమగ్ర చరిత్ర-సభలు-తీర్మానాలు ఇంతవరకు గ్రంథస్థం చేయకపోవడం ముఖ్యమైనకొరతగా వుంది.

1903లో గుంటూరు యువజన సాహితీ సమితి చర్చల సందర్భంగా ఆంధ్రరాష్ట్ర వాంఛకు బీజాంకురాలేర్పడినవి. జొన్నవిత్తుల గురునాదం, ఉన్నవ లక్ష్మీనారాయణ, చట్టి నరసింహారావుగారు మున్నగువారు జరిపిన చర్చల ఫలితంగా ఈ విషయంపైన వ్యాసాలు వ్రాసి, 1911లో యావదాంధ్రదేశ చిత్రపటాన్ని ప్రచరించారు. అందు వారు మదరాసు రాష్ట్రంలోని హైదరాబాదు సంస్థానంలోని ఆంధ్ర భూభాగాలకే పరిమితం గాక, మైసూరు, బేరార్ మధ్య పరగణాలు, ఒరిస్సా సరిహద్దున గల తెలుగు ప్రాంతాలను కూడా పేర్కొన్నారు.

1900లో హైదరాబాదులో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం ఏర్పడటం, 1905లో కొమర్రాజు లక్ష్మణరావు గారిచే విజ్ఞాన చంద్రికా గ్రంథమాల స్థాపన, చిలుకూరు వీరభద్రరావుగారి ఆంధ్రుల చరిత్ర ప్రచురణ, 1908లో కాశీనాథుని నాగేశ్వరరావుగారి ఆంధ్ర పత్రిక స్థాపన, 1908లో నిజాం ఆంధ్ర సోదరులు కూడా పాల్గొన్న బందరు ఆంధ్ర జనసభ, 1911లో చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి అధ్యక్షతన జరిగిన ప్రథమాంధ్ర గ్రంథాలయ మహాసభ ఆంధ్ర రాష్ట్ర వాంఛకు రూపకల్పన చేసినవని చెప్పవచ్చును.

1912లో నిడుదవోలులో జరిగిన గోదావరి, కృష్ణా, గుంటూరు మండలాల సమిష్టి కాంగ్రెస్ మహాసభలో ఆంధ్ర రాష్ట్ర తీర్మానాన్ని యువకులు ప్రవేశ పెట్టగా, విషయ నిర్ణయ సభలో ముందుగా చర్చించలేదను కారణంతో ఆ తీర్మానాన్ని పెద్దలు వాయిదా వేయించారు.

కొండా వెంకటప్పయ్యగారు ఆహ్వాన సంఘాదక్ష్యులుగా 1913లో బాపట్లలో ప్రధమాంధ్ర మహాసభ, శ్రీ బి.ఎన్. శర్మ అధ్యక్షతన జరిగింది. సభలో వేమవరపు రామదాసుగారు రాష్ట్ర తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ ముఖ్యమని భావించి, ఆ తీర్మానాన్ని ఆపు చేయించారు. ఈ సమస్యపై ప్రచారం సాగించుటకు కొండా వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభి, ముట్నూరి కృష్ణారావు, వల్లూరి సూర్యనారాయణ గార్లతో ఒక ప్రచారక సంఘం ఏర్పాటు కావించబడింది.

2వ మహాసభ విజయవాడలో న్యాపతి సుబ్బారావుగారి అధ్యక్షతన, 3వ మహాసభ విశాఖపట్నంలో పానుగల్ రాజాగారి అధ్యతన జరిగినవి. స్వాతంత్ర్య సిద్ధికి భాషారాష్ట్రాలే అనువైనవని, ఆంధ్రాభివృద్ధికి కళాశాలలు స్థాపించాలని అభ్యర్థిస్తూ తీర్మానాలు కావించారు.

1916లో కాకినాడలో బులుసు సాంబమూర్తిగారు ఆహ్వానసంఘ కార్యదర్శిగా ఉండి 4వ ఆంధ్ర మహాసభను నిర్వహించారు. ఆ సభలోనే ఆంధ్రరాష్ట్ర వాంఛా తీర్మానం మొదట ఆమోదింపబడింది. సభానంతరం సాంబమూర్తిగారు బాలగంగాధరతిలక్‌ను కలుసుకొని ఆంధ్రరాష్ట్ర కోర్కెను వివరించారు.

1917లో కలకత్తాలో జరిగిన అ.భా. కాంగ్రెస్ మహాసభ భాషా ప్రయుక్తంగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు ఏర్పడవలెనను తీర్మానాన్ని ఆమోదించి, తదనుగుణంగా కాంగ్రెస్ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీ-కరించింది.

బందరునుండి వెలువడే కృష్ణాపత్రికలో ప్రకటించే వ్యాసాలు, 'ఆంధ్రరాష్ట్రం'పై కొండా వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభిగార్లు వ్రాసిన రెండు పుస్తకాలు రాష్ట్రవాంఛా ప్రచారానికి బహుళంగా తోడ్పడినవి.

1920-22 సహాయ నిరాకరణద్యోమం, 1930-33 ఉప్పుసత్యాగ్రహం మహాత్మాగాంధీ నాయకత్వాన జరిగినవి. జాతీయ నాయకులందరు ఈ మహోద్యమాలలో పాల్గొన్నారు. ఆంధ్ర కాంగ్రెస్ నాయకులుకూడా జాతీయ స్వాతంత్ర్యోద్యమాలలో అత్యంత ప్రముఖపాత్ర వహించి జైళ్లలో నిర్బంధితులైనారు. ఆ కారణంగా 1936 వరకు మరల ఆంధ్ర మహాసభలు జరగలేదనే చెప్పాలి. 'స్వరాజ్యంలోనే స్వరాష్ట్రం' అను అభిప్రాయం వారిలో ప్రబలంగా వుండేది. స్వరాజ్యంకోసం ఉద్యమం సాగిస్తున్న దశలో ఆంధ్రరాష్ట్రం కావలాని పరప్రభుత్వాన్ని వారు యాచించదలచలేదు.

**91.** విజ్ఞాన చంద్రికా గ్రంథమాల స్థాపకులు

(1) కాశీనాథుని నాగేశ్వరరావు

(2) కొమర్రాజు లక్ష్మణరావు

(3) కొండా వెంకటప్పయ్య

(4) చిలకమర్తి లక్ష్మీనరసింహం

92. కృష్ణాపత్రిక ఎక్కడ నుంచి వెలవవడేది ?
(1) కలకత్తా (2) కాకినాడ
(3) విజయవాడ (4) బందరు

93. బాపట్లలో జరిగిన ప్రథమ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించినది.
(1) బి.ఎన్. శర్మ
(2) వేమవరపు రామదాసు
(3) ముట్నూరి కృష్ణారావు
(4) వల్లూరి సూర్యనారాయణ

94. యావదాంధ్ర దేశ చిత్ర పటాన్ని ప్రచురించిన సంవత్సరం
(1) 1903 (2) 1911
(3) 1908 (4) 1912

95. ఉప్పు సత్యాగ్రహం జరిగిన కాలం
(1) 1920-22 (2) 1913-20
(3) 1936-47 (4) 1930-33

96. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం ఏర్పడిన సంవత్సరం
(1) 1900 (2) 1905
(3) 1908 (4) 1911

97. ఆంధ్ర – తెలంగాణాల సంలీనం జరిగిన సంవత్సరం
(1) 1953 (2) 1956
(3) 1928 (4) 1936

98. నాలుగవ ఆంధ్ర మహాసభ జరిగిన సంవత్సరం
(1) 1917 (2) 1928
(3) 1916 (4) 1912

99. మూడవ ఆంధ్ర మహాసభకు ఆధ్యక్షత వహించినది ?
(1) డా॥ పట్టాభి
(2) కొండా వెంకటప్పయ్య
(3) పానుగల్లు రాజా
(4) బులుసు సాంబమూర్తి

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన పద్యభాగము చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు **100** నుండి **105** వరకు సరియైన సమాధానాలు రాయండి.

కరి యిటు లేపునం గవియఁగా
భగదత్తసుతుండు దీప్త ని
ష్ఠుర శరపంక్తి నాహవపటుత్వము
సూపిన నల్పకోప సుం
దరుఁడగుచున్ నరుండు
శతధారనిభం బగు నారసంబు భీ
కరగతి నేయఁ గూలె నది
కౌరవనాయక! పర్వతాకృతిన్

100. ఈ పద్యంలోని అలంకారము ఏది ?
(1) ఉపమాలంకారము
(2) పరికరాలంకారము
(3) స్వభావోక్త్యలంకారము
(4) రూపకము

101. ఈ క్రింది వాటిలో 'యుద్ధం' అనే అర్థానిచ్చే పదం.
(1) కవియఁగాన్ (2) శతధార
(3) ఆహవ (4) నిభంబు

102. 'నరుడు' అనే పదానికి పద్యసందర్భంలో గల అర్థం
(1) మానవుడు
(2) అర్జునుడు
(3) సుతుండు
(4) కౌరవ శ్రేష్ఠుడు

103. పర్వతంలా కూలి పోయిందేమిటి ?
(1) కరి (2) సుతుండు
(3) భగనదత్తుడు (4) సుందరుడు

104. ఈ పద్యంలోని ఛందస్సు
(1) ఉత్పలమాల (2) శార్దూలము
(3) మత్తేభము (4) చంపకమాల

105. 'పర్వతాకృతి' లోని సంధి
(1) యణదేశ సంధి
(2) సవర్ణదీర్ఘ సంధి
(3) గుణ సంధి
(4) వృద్ధి సంధి

**సూచన :** ఈ క్రింది వాటిలో అత్యంత సరైనదాన్ని ఎన్నికచేసి పూరించండి.

**106.** ఈ క్రింది వాటిలో వ్యాకరణ బోధనకు ఏది సమర్థవంతమైన పద్ధతి ?

(1) ఉదాహరణలలో కూడిన వ్యాకరణ సూత్రాల బోధన

(2) వాచకాన్ని అనువదించే క్రమంలో వ్యాకరణ సూత్రాలను బోధించటం.

(3) నిర్దిష్ట వ్యాకరణ గ్రంధాలను ఉపయోగిస్తూ, వ్యాకరణాన్ని బోధించటం.

(4) సందర్బ గతంగా వ్యాకరణ బోధనచేస్తూ, ఆ క్రమంలో సూత్రాలను కనుగొనేట్లు చేయటం.

**107.** 'సామాజిక సంపర్కం' (Social Interaction) అనే భావన ఎవరికి సంబంధించినది ?

(1) పాణిని

(2) స్కిన్నర్

(3) వైగాట్‌స్కీ

(4) కోహెల్‌బర్గ్

**108.** ఈ క్రింది వాటిలో ఏది విద్యార్థులు భాషను సముపార్జించటానికి ఉపయోగిస్తుంది ?

(1) విద్యార్థులు ఎక్కువగా మాట్లాడటానికి అనుమతించ-బడని ఇంటి వాతవరణం.

(2) ఇంటి దగ్గర మరియు పరిసరాలలో పెద్దలు మాట్లాడుకోవడాన్ని వినటం.

(3) విద్యార్థులను సరియైన ఉచ్చారణ/వాక్యాలను పునరుక్తం చేయమని కోరటం.

(4) ఇతర విద్యార్థులతో ఆడుకోవటం.

**109.** ఈ క్రింది సందర్భంలో పిల్లలు భాషను సహజ పద్ధతిలో సముపార్జించుకుంటారు.

(1) ఒక సమయంలో ఒకే భాష ఉన్నప్పుడు.

(2) తక్షణ పరిసరాలలో ఒక భాష కంటే ఎక్కువ భాషలు ఉన్నప్పుడు.

(3) ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ఉన్నప్పుడు.

(4) ఆ భాష యొక్క వ్యాకరణ నిర్మితి ఉన్నప్పుడు.

**110.** ఒక వాచకాన్ని చదవటానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది అత్యంత ప్రధానమైంది ?

(1) వాచకంలోని ప్రతిపదం చదవటం.

(2) విరామచిహ్నాలపట్ల దృష్టి ఉంచటం.

(3) లిఖిత వాచక అర్థాన్ని గ్రహించటం.

(4) సరైన ఉచ్చారణతో బిగ్గరగా చదవటం.

**111.** భాషా బోధన విషయంగా ఈ క్రింది వాటిలో ఏది లక్ష్యం కాదు ?

(1) అవగాహన చేసుకొని చదివే సామర్థ్యం.

(2) ప్రయత్నంతో భావాల వ్యక్తీకరణ.

(3) తాము విన్నదానిని అవగతం చేసుకొనే సామర్థ్యం

(4) పొందికలో కూడిన రచనా విధానాన్ని వృద్ధి పరచు-కోవడం.

**112.** ధ్వని సంబంధస్పృహ ఈ క్రింది వాటిలో దేనితో ఎక్కువ సహ సంబంధాన్ని కలిగి ఉంటుంది ?

(1) శ్రవణ సామర్థ్యం

(2) భాషణ సామర్థ్యం

(3) పఠన సామర్థ్యం

(4) లేఖన సామర్థ్యం

**113.** నోమ్ ఛామ్‌స్కీ పిల్లలో భాషకు సంబందించి ఏ సహజ సామర్థ్యాన్ని కలిగి ఉంటాడని విశ్వసిస్తాడు ?

(1) భాషా సముపార్జన

(2) భాషానుకరణ

(3) భాషా పరివర్తన

(4) భాషానువాదం

**114.** భాషా నైపుణ్యాలు ఈ క్రింది విధానం ద్వారా బోధించబడాలి.

(1) అనుకరణ ద్వారా

(2) ఏకాంతత్వంలో

(3) సవివరాణత్మక పద్ధతి ద్వారా

(4) సమగ్ర పరచిన విధానం ద్వారా

**115.** తొలి అభ్యాసకులను ఉపా-ధ్యాయురాలు బొమ్మలు గీసి రంగులు వేయమని ప్రేరేపిస్తున్నది. ఈ సందర్భంలోఆమె చేస్తున్నది :

(1) విద్యార్థులను తరగతి గదిలో నిశ్శబ్దాన్ని పాటించేట్లు చేయటం.

(2) చక్కటి అప్రయత్న పూర్వకనైపుణ్యాలను (fine motor skills) పెంపొం-దించటం.

(3) బాల చిత్రకారులుగా వికసించేందుకు అవకాశం ఇవ్వటం.

(4) కేవలం విద్యార్థులను పనిలో నిమగ్నులను చేయటం.

**116.** ఈ క్రింది వాటిలో ఏ ఆచరణ మౌఖిక భాషా నైపుణ్యం ఎక్కువ వృద్ధి చెందడానికి ఉపకరిస్తుంది ?

(1) వ్యక్తిగతంగా మరియు బృందంగా కవితలను పఠించటం.

(2) రోల్ ప్లేలో పాల్గొనటం.

(3) ఉపాధ్యాయులతోపాటు ఒక బృందంగా వాచకంలోని ఒక అధ్యాయాన్ని చదవటం.

(4) ఉపాధ్యాయులతోపాటు సరైన ఉచ్చారణను ముక్తకంఠంతో బృందంగా అభ్యసించటం.

**117.** ఒక మూడవ తరగతి ఉపాధ్యాయురాలు ఒక అధ్యాయంలో ఇవ్వబడిన కథను సరైన క్రమంలో అమర్చమని విద్యార్థులను అడుగుతుంది. ఈ కార్యకలాపం దేనికి ఉపకరిస్తుంది ?

(1) అవగాహన సంబంధ పఠనం.

(2) అవగాహన చేసుకోగలిగిన సూచన.

(3) వారి లేఖన నైపుణ్యాలను పెంపొందిచటం.

(4) విద్యార్థులు మాట్లాడే సమయాన్ని అధికం చేయటం.

**118.** ఒక రెండవ తరగతి ఉపాధ్యాయుని వస్తువులకు పేర్లు రాసి తరగతి గదిలో ఉంచింది. ఇది లిఖిత పదానికి వాస్తవ వస్తువులలో సంబంధాన్ని కలుపు కోవడానికి ఉపకరిస్తుంది. ఈ పని విద్యార్థులు తమ ______ ను పెంపొందించు-కోవడానికి ఉపకరిస్తుంది.

(1) వ్యాకరణం (2) రాసే నైపుణ్యం

(3) పద సంపద (4) చేతి రాత

**119.** ఈ క్రింది వాటిలో ఏది విద్యార్థి యొక్క భాషా సామర్థ్యాన్ని అంచనా వేయటంలో తక్కువ ప్రభావ శీలమైనది ?

(1) కథ చెప్పటం

(2) కథ రాయటం

(3) ఒక సంఘటనను వర్ణించటం

(4) ఉక్త లేఖనం (Dictation)

**120.** విద్యార్థులలో భాషాసామర్థ్యాన్ని పెంపొందించటానికి ఈ క్రింది వాటిలో ఏ ప్రశ్నలు అత్యంత సహాయకారులుగా ఉంటాయి ?

(1) మీకు ఇష్టమైన ఒక పుస్తకం పేరు చెప్పండి.

(2) 'ప్రాధాన్యం' అనే పదం ఉపయోగిస్తూ ఒక వాక్యం రాయండి.

(3) మీకూ, మీ అమ్మకు మధ్య సంభాషణ రాయండి.

(4) మీరు చదివిన ఒక కవిత రాసిన కవి పేరు చెప్పండి.

**అభ్యర్థులు తెలుగును భాష-II** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - **V** **లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150],** if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

# భాగము – V

## భాష – II

## తెలుగు

**అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచనలు :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **121** నుండి **128** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

సుమారు 6 శతాబ్దాల క్రితం దేదీప్యమానంగా వెలిగిన దుర్గం రాచకొండ. ఇది పర్వత పంక్తుల మధ్య ఒక అభేద్య గిరిదుర్గంగా నిలిచింది. తెలంగాణలో ఆనాడు ఇది సువిశాల సామ్రాజ్య రాజధాని. తెలంగాణలో కాకతీయుల తరువాత ఇది పెద్ద రాజ్యం. నల్గొండ జిల్లాలోని ఈ దుర్గాన్నుండి రేచర్ల పద్మనాయక రాజులు పాలించారు.

క్రీ.శ. 1323లో ఓరుగంటిని ఉలుగ్‌ఖాన్ గెలిచి, ముస్లిం పాలకులను నియమించి, తండ్రి ఘియాసుద్దీన్ వధించి మహమ్మద్ బిన్ తుగ్లక్ పేరుతో ఢిల్లీ సింహాసనాన్ని క్రీ.శ. 1326లో ఆక్రమించిన రోజుతో హిందూ రాజ్యం అంతరించి హిందువులు చాలా కష్టాలు పడ్డారు. కాకతీయ ప్రతాపరుద్రరాజు కాలంలో ఓరుగల్లు కటకం (కోట నగరం) పాలించిన నాగయ గన్నయ కాకతీయ రాజ్య పతనానంతరం మతం మారి మాలిక్ మక్బూల్ పేరిట ఓరుగల్లుకు వజీర్ అయినాడు. నిరవద్యపురం, రాజమహేంద్రం ముస్లింల వశంఐనాయి. ఈ కాలంలో హిందువుల అష్టకష్టాలగూర్చి ప్రోలయ నాయకుని విలస శాసనం విస్తారంగా పేర్కొంది. కాకతీయుల సేనానులైన రెడ్డి, వెలమ నాయకులు, సామంతులు కూడగట్టుకొని తిరిగి తురక రాజ్యాలను హిందూ రాజ్యాలుగా మలచుకొన్నారు. వాటిలో రేచర్ల సింగమనాయకుడు నిర్మాణం ప్రారంభించిన రాచకొండ తరువాత బలమైన దుర్గంగా మారింది.

సింగమనాయకుడు ప్రతాపరుద్రుని కొలువులో సేనాని. అతని కుమారుడు అనపోత నాయకుడు రాజధానిని అమనగల్లు నుండి రాచకొండకు క్రీ.శ. 1361లో మార్చినాడు. తరువాత పద్మనాయకులు బహమనీలకు, ఆపై కళింగ (ఒరిస్సా) ఆధీశులకు స్నేహ హస్తాన్ని చాచినారు. క్రీ.శ. 1325 నుండి సుమారు నూటయాభై సంవత్సరాలుగా సాగిన ఈ రాజవంశంలో సింగమ, అనపోత, రెండవ సింగమ, రెండవ అనపోత, రావుమాధవ, మూడవ సింగమలు ఒకరి తరువాత ఒకరు పాలించారు. వీరి ఈ రాజవంశం క్రమం దేవలమ్మ నాగారం చెరువుగట్టు శాశనం (క్రీ.శ. 1429)లో ప్రస్తావించబడింది. సింగమనాయకుని తండ్రి ఎరదాచా నాయకుడు దీంట్లో మూలపురుషుడుగా పేర్కోబడ్డాడు. దేవరకొండ రాజ్యంలో వీరి సోదర వంశం కొనసాగించింది. మొదటి అనపోతా నాయకుడు తన తమ్ముడు మదానాయకుణ్ణి ఈ రాజ్యంలో ప్రతిష్ఠించాడు.

రాచకొండ పద్మనాయక రాజులది రేచర్ల గోత్రం, వీరు వెలమలుగా ప్రసిద్ధులు, పలనాటి యుద్ధానంతరం రేచర్ల వంశీకులు కాకతీయుల ప్రాపు సంపాదించినారు. రేచర్ల ఎరదాచా నాయకుడు ప్రతాపరుద్రునికి కుడిభుజం ఐనాడు. అతనికి 'పంచపాండ్య ధలవిభాళ' అని బిరుదు. తమిళనాట పాండ్యులను పారదోలుటలో ప్రతాప రుద్రునకు సాయపడినాడు. గణపతిదేవుని కాలంలో దామనాయకుడు, రుద్రచమూవతి, రుద్రమ కాలంలో తిరుగుబాట్లు నణచిన ప్రసాదాదిత్యనాయకుడు ఎరదాచానాయనికి పితరుల స్థానంలోని వారు. సింగమ నాయకుడు కూడా ప్రతాపరుద్రునికి సాయపడి అతని నుండి అశీతి వరాలు (80 వరాలు) పొంది 'అశీతి సింగమ' అయినాడు.

ఓరుగల్లు కాకతీయుల తర్వాతి రాజు కాపయ బహుమనీలతో యుద్ధాలు చేస్తుండగా అవకాశం సూచి రేచర్ల సింగమ నాయకుడు అంతర్వేది, ఏలేశ్వరాలు

ఆక్రమించి, తన రాజ్యం విస్తరింప చేసికొని జల్లిపల్లిపై దండెత్తి సోమ వంశీకుల చేతిలో మోసంతో చంపబడ్డాడు. వీరుడైన ఇతని కుమారుడు అనరపోతనాయకుడు ఆమనగల్లు రాజ్యాధికారం చేపట్టి, మొదట జల్లిపల్లిని గెలిచి సోమ వంశాన్ని, రెడ్డి రాజులను అంతం చేసి, 'సోమకుల పరశురామ' బిరుదు పొంది, క్రీ.శ. 1367లో కళింగపై యుద్ధము చేసినట్లు అతని సింహాచల శాసనం చెప్తోంది. ఆ పిదప ఓరుగల్లు, భువనగిరి, శృంగారం దుర్గాలు జయించి 'ఆంధ్రదేశాధీశ్వర' అని ప్రశంసింపబడ్డాడు. శ్రీపర్వతము (శ్రీశైలం) వద్ద కృష్ణానదికి సోపానములు కట్టించినాడు. తమ్ముడైన మాదానాయుని దేవరకొండ దుర్గాధిపతిని చేసినాడు. ఈ అన్నదమ్ముల సంతతులు చివరిదాకా సోదర భావంతో నడిచాయి. అందుకే రాచకొండ దేవరకొండ రాజ్యాలని చరిత్రకారులు కలిపి చెప్పుతారు.

అనపోతనాయకుని పెద్దకొడుకు రెండవ సింగమనాయకుడు (క్రీ.శ. 1384-99) కళ్యాణదుర్గ విజేత అని 'చమత్కార చంద్రిక' వివరించింది. ఈతడు రెడ్డిరాజుల ఏలుబడిలోని పెదవేగి, బెండపూడి మొదలైన దుర్గాలు జయించి సామ్రాజ్యం విస్తరించినాడు. విజయనగర రాజులతో యుద్ధాలు చేసినాడు. ఈతడు కుమారసింగమగా, సర్వజ్ఞ సింగభూపాలుడుగా పేర్కొబడ్డ గొప్ప కవి, కవిపండిత పోషకుడు.

రెండో అనపోతనాయకుడు (1399-1421) ఈ రాచకొండ పద్మనాయకులలో మహాపరాక్రమశాలి. అద్దంకి రెడ్డి రాజ్యం, కొండవీటి రెడ్డి రాజ్యాలుగా రెడ్డిరాజులు ప్రసిద్ధులు. కొండవీటి రెడ్డి రాజ్యం రాజమహేంద్ర రెడ్డి రాజ్యంగా కొమరగిరి రెడ్డి కాలంలో చీలింది. ఈ సమయంలో విజయనగర రాజ్యానికి రాచకొండ రాజులు సన్నిహితులైనారు. రెండో అనపోత సోదర దేవగిరి రాజ్యపు లింగమనేడుతో కలిసి కొండవీటి పెదకోమటి వేమారెడ్డిని వధించినాడు. ఈతని తమ్ముడు మాదానాయుడు (1421-30) రాజ్యమేలుతుండగా బహమనీల దాడులవల్ల రాజ్యాధికారం శిథిలమైంది. బహమనీ రాజ్యదీశుడు అహ్మద్‌షా సేనానికి అజీంఖాన్‌తో ఓడిపోయి క్రీ.శ. 1425లో సుల్తాన్‌తో సంధి చేసికొన్నాడు. ఓరుగల్లు జారి బహమనీ రాజ్యంలో కలిసింది. ఈతని భార్య నాగాంబిక రాచకొండకు పశ్చిమోత్తరాన ఉన్న దేవలమ్మ నాగారం వద్ద నాగసముద్రమనే గొప్ప చెరువు త్రవ్వించి శాసనం (క్రీ.శ. 1429) వేయించింది. ఈ శాసనంలో మాదానాయుడు రామాయణానికి వ్యాఖ్య రాసి రామునికే అంకితమిచ్చాడు అని ఉంది.

పినతండ్రి మాదానాయుని మరణానంతరం రెండో అనాపోతానాయని కుమారుడు మూడో సింగమనాయుడు రాజ్యాధికారం (క్రీ.శ. 1430-1475) చేపట్టాడు. ఈతని కాలంలో రాచకొండ దుర్గం చేజారింది. బహమనీ సుల్తాన్ అల్లాఉద్దీన్‌షా సేనాని సంజర్‌ఖాన్ చేతిలో సింగమనాయుడు ఓడిపోగా సుల్తాన్ తమ్ముడు మహమ్మద్‌ఖాన్ రాచకొండకు స్థానిక పాలకుడైనాడు. అల్లాఉద్దీన్ మరణానంతరం హుమయూన్ రాజు కాగా (క్రీ.శ. 1457) అతనిని గెలిచేందుకు వీరికి సాయంగా వచ్చిన కళింగ రాజు కపిలేశ్వరజగపతి కుమారుడు కుమార హంవీరుడు వచ్చి తెలంగాణను బహమనీల నుండి విడిపించినాడు. రాచకొండ, భువనగిరి, ఓరుగల్లు దుర్గాలను హంవీరుడు పట్టుకున్నాడు (క్రీ.శ. 1464). ఈ సంవత్సరం రాచకొండ తిరిగి పద్మనాయకుల ఏలుబడిలోనికి వచ్చింది. సర్వజ్ఞ సింగమనాయకుని తమ్ముడు రామధర్మానాయుడు వరంగల్ జిల్లాలోని శాయంపేటలో 1464లో చంద్రగ్రహణ సమయాన వేంకటేశ్వరునకు దానంగా ముచ్చెర్ల, ముందు పల్లెలు దానం చేసినాడు. అంటే అప్పటికి వారికి అధికారం తిరిగి స్థిరపడిందన్నమాట.

**121.** నాగ సముద్రం చెరువును త్రవ్వించినది.

(1) నాగాంబిక

(2) పెదకోమటి వేమారెడ్డి

(3) రెండో అనపోతనాయకుడు

(4) మాదానాయుడు

**122.** సింగమనాయకుడు ఎవరి కొలువులో సేనాని ?

(1) రెండవ అనపోత
(2) రావు మాధవ
(3) మాడవ సింగమల
(4) ప్రతాపరుద్రుడు

**123.** 'ఆంధ్ర దేశాధీశ్వర' అనే బిరుదు పొందినది.

(1) సింగమనాయకుడు
(2) అనపోతనాయకుడు
(3) ప్రసాదిత్యనాయకుడు
(4) మాదానాయకుడు

**124.** ప్రతాపరుద్రుడికి సహాయపడి అతని నుంచి 'అశీత' వరాలు పొందినది ఎవరు ?

(1) ప్రసాదిత్యనాయకుడు
(2) అనపోతనాయకుడు
(3) మాదానాయకుడు
(4) సింగమనాయకుడు

**125.** చెరువుగట్టు శాసనం వేయబడిన సంవత్సరం

(1) క్రీ.శ. 1429 (2) క్రీ.శ. 1361
(3) క్రీ.శ. 1326 (4) క్రీ.శ. 1323

**126.** క్రీ.శ. 1361లో రాజధానికి ఆమనగల్లు నుండి రాచకొండకు మార్చినది ఎవరు ?

(1) సింగమ నాయకుడు
(2) అనపోత నాయకుడు
(3) మాలిక్ మక్బూల్
(4) రావు మాధవ

**127.** ఉలుగ్‌ఖాన్ ఓరుగంటిని గెలిచిన సంవత్సరం

(1) క్రీ.శ. 1326 (2) క్రీ.శ. 1323
(3) క్రీ.శ. 1361 (4) క్రీ.శ. 1365

**128.** రాచకొండ తిరిగి పద్మనాయకుల చేతిలోకి వచ్చిన సంవత్సరం.

(1) క్రీ.శ. 1464 (2) క్రీ.శ. 1457
(3) క్రీ.శ. 1470 (4) క్రీ.శ. 1475

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి, **129** నుండి **135** వరకు వున్న ప్రశ్నలకు సరియైన సమాధానములు రాయండి.

ప్రసిద్ధ అలంకారికుడు ప్లెకినోవ్ (Plekhnov) ప్రతిపాదించిన "Flow of water theory" ప్రకారం చరిత్రలో ఆయా దేశ కాలానుగుణ పరిస్థితులను బట్టి ఏదో ఒక దేశంలో పునరుజ్జీవనోద్యమం (Renaissance) ప్రారంభమవుతుంది. నీరు పల్లానికి ప్రవహించినట్లుగానే ఈ ఉద్యమం గూడా ముందుగా తాను పుట్టిన దేశం నుండి, అదే స్థితి గతులతో కొట్టుకులాడుతున్న ఇతర దేశాలపై తన ప్రభావాన్ని చూపుతుంది. ఇటలీ ప్రసిద్ధ రచయిత సెనికా (Seneca) మీద గ్రీకు ట్రాజెడీల ప్రభావం ఉంటే, సెనికా ప్రభావంతో ఆంగ్లంలో ఎన్నో 'ట్రాజెడీలు వెలసినాయి'. టర్గనోవ్, జుకొవిస్కి మొదలగు రష్యా నాటక రచయితలపై ఇంగ్లీషు, స్కాటిష్ రచయితల ప్రభావముండేది. ఎన్నో రష్యన్ నాటకాలు ఈ శతాబ్దం నుండి అమెరికాలో ప్రదర్శింపబడుతున్నాయి. 'షా' తాను 'మోలియర్' పద్ధతుల్ని అనుసరిస్తానని తెలియజేశాడు. ప్రథమంగా షేక్స్పియర్ 'జూలియస్ సీజర్' నాటకాన్ని తెలుగులోని అనవదించింది స్వర్గీయ వావిలాల వాసుదేవశాస్త్రి. తర్వాత గురజాడ శ్రీరామమూర్తిగారు. "మర్చంట్ ఆఫ్ వెన్నిస్" అనే మరో షేక్స్పియర్ నాటకాన్ని అనువదించారు. ఆ తర్వాత నిద్రాణమై ఉన్న సంఘాన్ని జగృతం చేయాలని స్వర్గీయ వీరేశలింగంగారు ఆంగ్ల నాటక ప్రభావంతో ఎన్నో ప్రహసనాలను రచించారు. "షెరిడిన్ నాటకాలైన" "డ్యూయెన్నా" "రైవల్స్" నాటకాల్ని గూడా పంతులుగారు

తెలుగులోకి అనువదించారు. ఆంధ్ర నాటక పితామహ స్వర్గీయ ధర్మవరం రామకృష్ణమాచార్యుల వారి విషాద నాటక రచనల్లో ఆంగ్ల ప్రభావం ద్యోతకమవుతుంది. వారెన్నుకున్న పౌరాణిక, చారిత్రక, సాంఘిక ఇతివృత్తాలలో, రచనా శిల్పంలో, పాత్రల స్వభావ సరళిలో పాశ్చాత్య ముద్ర స్పష్టంగా కన్పిస్తుంది. ప్రతాపరుద్రీయం, కన్యాశుల్కం నాటకాలమీద ఆంగ్ల నాటక ప్రభావం ఉన్నదనుట స్పష్టం. చారిత్రక నాటక పితామహ శ్రీ కోలాచాలం శ్రీనివాసరావుగారి చారిత్రక నాటకాలపైనా ఆచంట సాంఖ్యాయన శర్మగారి "మనోరమ" వల్లూరి బాపిరాజుగారి "సాగరిక" మొదలగు నాటకాలపైన షేక్స్పియర్ ప్రభావం గోచరిస్తుంది. ఆత్రేయ "ఎన్.జి.వో " పై ఇబ్సన్, ఆస్కార్ వైల్డ్ రచనా ముద్రను గమనించగలం. తెలుగు నాటకాల తొలి రోజుల్లో, పాశ్చాత్య నాటక రచనా ప్రభావం అనువాదాలకు మాత్రమే పరిమితమైతే, ఆధునిక తెలుగు నాటక రచయితలు కేవలం అనువాదలతోనే సరిపెట్టుకోక, పాశ్చాత్య ఇతివృత్తాల ఆధారంగానూ, సమస్యల ఆధారంగానూ తమ రచనలకు వికాసవంతం చేసుకోవటం గమనించగలం.

1965 సం॥లో వచ్చిన 'మరో మొహంజోదారో' నాటకంతో పాశ్చాత్య నాటక ప్రదర్శనా ప్రయోగం గూడా తెలుగు నాటకంపై ప్రసరించటం ప్రారంభమైంది. విజయవంతమైన ఈ 'ఎలియనైజేషన్' ప్రయోగం ఆ తర్వాత తెలుగు నాటక రచయితలకు, దర్శకులకు ఒక వరవడిగా మారింది. క్రమంగా పాశ్చాత్య నాటకరంగాన్ని అవహించిన వివిధ సిద్ధాంతాలూ, ప్రయోగాలు తెలుగు నాటక రంగంలోకి చొచ్చుకు వచ్చాయి. రియలిజం, నేచురిలిజం, సింబాలిజం, సర్రియలిజం, ఎక్స్ప్రెషనిజం, అబ్జర్డిజం ఆదీగా పల వివిధ సిద్ధాంతాలూ, ప్రయోగాలూ తెలుగు నాటక రంగంలో గూడా వేళ్ళూనుకున్నాయి. వాస్తవిక చిత్రణతో, సమకాలీన వస్తువుతో ప్రయోగింపబడేది 'రియలిజం'. సామాన్యుల జీవితానుభవాలను వాళ్లకు పరిచితమైన భాషలోనే తెలియజెప్పాలంటుందీ వాదం. "స్ట్రైక్, సార్ద్" లు ఈ సిద్ధాంత రూపకల్పనకు ఆద్యులు. "కన్యాశుల్కం, ఎన్.జి.వో" నాటకాలు ఈ కోవలోనివే. వాస్తవికత సంఘటనలలోనూ, చిత్రీకరణలోనూ, వేసభాషల్లోనూ సహజత్వంలో కలగలసిపోవాలని చెప్పేది "నేచురిలిజం" హెబ్బెల్ (జర్మనీ) ఎమలీజోలా (ఫ్రాన్స్) బెలాస్కా (అమెరికా), స్టానిస్లవిస్కీ (రష్యా) మొ॥వారు ఈ వాదానికి ప్రాచుర్యం కల్గించారు; ఆనాటి "మా భూమి," ముందడుగు నాటకాలతో పాటు ఈనాటి పెక్కు తెలుగు నాటకాలు ఈ కోవక్రిందకే వస్తాయి.

పాశ్చాత్య దేశాల్లో బలం పుంజుకొన్న మరో సిద్ధాంతం "సింబాలిజం" కేవలం సంభాషణల్లోనూ, అభినయంతోనే గాక ప్రతీకల ద్వారా గూడా ప్రేక్షకులకు నాటక సందేశాన్ని అందించవచ్చునంటారు ఈ సిద్ధాంత వాదులు. ఈ వాదాన్ని ప్రాచుర్యానికి తెచ్చింది "మేటర్ లింక్" , "అడాల్ఫ్ అప్పియా"లు. సామాజిక వాస్తవాల్ని మరింత ఎఫెక్టివ్‌గా, గాఢంగా చెప్పవచ్చునంటారు వీళ్ళు. తెలుగులో ఆత్రేయ "భయం", ఆర్.వి. చెలం ఇది నాటకం కాదు" మొదలగునవి ఈ కోవలోనివే.

**129.** సింబాలిజంలో రాసే నాటకాలలో సందేశం ఈ క్రింది వానిలో ఒక దాని ద్వారా అందించబడుతుంది.

(1) సహజత్వం (2) ప్రతీకలు

(3) అభినయం (4) సంభాషణలు

130. 'రైవల్స్' అనే నాటకాన్ని తెలుగులో అనువదించిన వారు
(1) వీరేశలింగం
(2) గురుజాడ శ్రీరామమూర్తి
(3) కోలాచలం శ్రీనివాసరావు
(4) ఆంచంట సాంఖ్యాయన శర్మ

131. 'ఎన్.జి.ఓ' ఎవరి రచన ?
(1) ఇబ్సన్ (2) ఆత్రేయ
(3) ఆస్కార్‌వైల్డ్ (4) షేక్స్పియర్

132. 'మనోరమ' ఎవరి రచన ?
(1) వీరేశలింగం
(2) ధర్మవరం రామకృష్ణమాచార్యులు
(3) కోలాచలం శ్రీనివాసరావు
(4) ఆచంట సాంఖ్యాయన శర్మ

133. జూలియస్ సీజర్ నాటకాన్ని తెలుగులోకి అనవదించినది
(1) గురజాడ శ్రీరామమూర్తి
(2) వీరేశలింగం
(3) వావిలాల వాసుదేవ శాస్త్రి
(4) రామకృష్ణమాచార్యులు

134. 'సెనెకా' ఏ దేశానికి చెందిన రచయిత ?
(1) భారతదేశం
(2) రష్యా
(3) అమెరికా
(4) ఇటలీ

135. 'కన్యాశుల్కం' ఏ కోవకు చెందిన రచన ?
(1) నేచురలిజం
(2) సింబాలిజం
(3) సర్రియలసిజం
(4) రియలిజం

**సూచన :** ఈ క్రింది వాటిలో అత్యంత సరైనదాన్ని ఎన్నికచేసి పూరించండి.

136. ఈ క్రింది వాటిలో ఏది పిల్లల భాషా సముపార్జనలో ప్రముఖ పాత్ర వహిస్తుంది ?
(1) ఉపాధ్యాయురాలు
(2) కుటుంబం
(3) పాఠశాల
(4) ప్రసారమాధ్యమం

137. ఈ క్రింది వాటిలో దేనిలో వ్యాకరణ సూత్రాలను బట్టీ పట్టడం అనేది ప్రధాన అంశంగా ఉంటుంది ?
(1) నిర్మాణాత్మక పద్ధతి (స్ట్రక్చరల్ అప్రోచ్)
(2) ప్రత్యక్ష పద్ధతి (డైరక్ట్ మెథడ్)
(3) వ్యాకరణ అనువాద పద్ధతి (గ్రామర్ ట్రాన్స్‌లేషన్ మెథడ్)
(4) సహజ పద్ధతి (నేచురల్ అప్రోచ్)

138. ఒక భాషను నేర్చుకునే క్రమంలో ఈ క్రింది వాటిలో ఏది ప్రాధన్యత లేని అంశం ?
(1) ప్రేరణ
(2) ఆత్మవిశ్వాసం
(3) అభ్యసనంపట్ల ఉండే వైఖరీ
(4) అనువాదం

139. పిల్లలకు వ్రాయటాన్ని నేర్పే క్రమంలో ఒక ఉపాధ్యాయురాలిగా మీరేం చేస్తారు ?
(1) విద్యార్థులను ఆ భాషకు సంబంధించిన వర్ణమాల వ్రాయమని అడగటం.
(2) విద్యార్థులకు తమ భావాలను వెల్లడించే అవకాశం కల్పించటం.
(3) పిల్లలను మొదట కంఠస్థం చేయమని అడగటం, ఆ పిదిప చక్కటి దస్తూరితో ఒక పేరాగ్రాఫ్ రాయమని అడగటం.
(4) నల్లబల్ల ద్వారా పిల్లలు అక్షరాలు రాసుకునే అవకాశం ఇవ్వటం.

**140.** ఈ క్రింది వాటిలో ఏది విద్యార్థులు బోధన, అభ్యసన సామగ్రిని ఎంచుకోవటానికి ముఖ్యమైంది ?

(1) అది అందుబాటులో ఉన్న మార్కెట్లో దొరకాలి.

(2) అది ఎక్కువ ఖరీదు ఉండకూడదు.

(3) దానిని విద్యార్థులే తయారు చేయాలి.

(4) అది సందీర్భకరించబడాలి మరియు సమగ్ర పద్ధతిలో ఉపయోగించబడాలి.

**141.** రెండవ తరగతి విద్యార్థులు కొందరికి కొన్ని 'ఫోనీమ్స్‌ను' (ధ్వనులు) ఉచ్చరించటంలో ఇబ్బంది ఉంది. ఈ క్రింది వాటిలో ఏ వ్యూహం ఈ సమస్యనను పరిష్కరించేందుకు ఉపకరిస్తుంది ?

(1) ఆమె మనిషి నోటి నమూనాను ఉపయోగిస్తూ ఒక ఫోనీమ్‌ను పలకటంలో ఉండే అంశాన్ని ప్రదర్శించి చూపాలి.

(2) ఆమె కనీసంగా జంటగా ఉండే ప్రాస పదాలను ఉపయోగించాలి. మరియు విద్యార్థులను మొత్తం పదంలో ఉండే ధ్వనిని ఉచ్చరించి గుర్తించేటట్లు చేయాలి.

(3) వాచకాన్ని బిగ్గరగా చదువుతూ, ధ్వనుల ఉపయోగాన్ని అందులోంచే ఉదాహరించి చూపాలి.

(4) వారికి వల్లె వేయించటం, అభ్యాసం చేయించాలి. తద్వారా వారు దానిని పదేపదే అనటం ద్వారా సమస్యను అధిగమించేట్లు చేయాలి.

**142.** ఏ బోధనా పద్ధతిలో వ్యాకరణ సూత్రాలమీద దృష్టి పెట్టటం, ఆ తరువాత వాటిని ఆధారం చేసుకుని అనేక ఉదాహరణలు ఇవ్వటం జరుగుతుంది.

(1) అనుగమన పద్ధతి (ఇండక్టివ్ మెథడ్)

(2) నిగమన పద్ధతి (డిడక్టివ్ మెథడ్)

(3) వ్యాకరణ అనువాద పద్ధతి

(4) ప్రత్యక్ష పద్ధతి

**143.** అభ్యాసకులు భాషా సముపార్జన ఇలా చేస్తారు.

(1) భాషను సహజ పరస్పరణ సంభాషణ వాతావరణంలో వాడటం ద్వారా.

(2) భాషా నిర్మాణాన్ని విశ్లేషించటం ద్వారా.

(3) ఆ భాషకు సంబంధించి సాహిత్యం చదవటం ద్వారా.

(4) ఆ భాషను మాట్లాడే వాళ్ల సంస్కృతిని నేర్చుకోవటం ద్వారా.

**144.** ఈ క్రింది వాటిలో ఏది చక్కని మోటార్ స్కిల్స్‌ను పెంపొం- దించటానికి ఉదాహరణ ?

(1) ఎక్కటం

(2) గెంతటం

(3) వ్రాయటం

(4) చదవటం

**145.** ఈ క్రింది వాటిలో ఉపాధ్యాయు-రాలు అడిగే ఏ ప్రశ్న తరగతిలో బహు భాషావాదాన్ని ప్రోత్సహిస్తుంది ?

(1) బెలూన్లు ఎంత ఎత్తుకు ఎగర గలవు
(2) మీ భాషలోని కూరగాయల పేర్లు రాయండి.
(3) మీకు పెంపుడు జంతువు ఉందా ?
(4) మీరు లేఖలు రాశారా ?

**146.** క్రింది తరగతులలో 'రైమ్స్' ఉపయోగించాలి. ఎందుకంటే అవి

(1) అభ్యాసకులకు లక్ష్య భాషను మాట్లడే అవకాశాలను కల్పిస్తుంది.
(2) అభ్యాసకులను క్రమ శిక్షణలో పెడుతుంది.
(3) లక్ష్య భాష వ్యాకరణాన్ని నేర్చుకోవటంలో అభ్యాసకులకు సహకరిస్తుంది.
(4) కఠిన పదాలను వివరించేందుకు వాక్యాలను రూపొందించేందుకు అభ్యాసకులకు తోడ్పడుతుంది.

**147.** ఒక ఉపాధ్యాయురాలు తరగతి గదిలో శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించుకుంది. ఆమె విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వారిలో ఆసక్తిని పెంపొందించే శోధనాత్మక ప్రశ్నలను, చర్చను రేకెత్తించే కొన్ని మేథోమధన కార్యక్రమాలను, పనులను ప్రణాళికగా వేసుకుంది. ఈ ఏర్పాట్లు ఎందుకంటే

(1) శ్రవణ పూర్వ కార్యక్రమాలు
(2) శ్రవణక్రమ కార్యక్రమాలు
(3) శ్రవణానంతర కార్యక్రమాలు
(4) శ్రవణ కార్యక్రమాల అనుసరణ.

**148.** తరగతిగదిలో బొమ్మలు/పోస్టర్లు వాడటానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది వాస్తవం కాదు ?

(1) అది విద్యార్థులు చిత్రాలను పరిశీలించేందుకు ఒక అవకాశం కల్పిస్తుంది.
(2) అది విద్యార్థులు తమని తాము వ్యక్తీకరించు-కునేందుకు, చిత్రాల ఆధారంగా రాసేందుకు ఒక అవకాశం కల్పిస్తుంది.
(3) అది విద్యార్థులకు ఊహాత్మక ప్రపంచంలో స్థానం కల్పిస్తూ తరగతి గదిలోని విద్యార్థుల సృజనాత్మకతకు చోటు కల్పిస్తుంది.
(4) అది విద్యార్థులు తమ శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకొనే అవకాశం కల్పిస్తుంది.

**149.** ప్రారంభ అక్షరాస్యతాదశలో ఈ క్రిందిది కూడా లేఖనం క్రిందికే వస్తుంది.

(1) అక్షరాలు పూపొందించటం.
(2) పదాలు రాయటం.
(3) వాక్యాలు తయారు చేయటం.
(4) బొమ్మలేయడం.

**150.** అభ్యాసకుల భాషా ఉపయోగాన్ని అంచనా వేయటంలో ఈ క్రింది వాటిలో ఏది అత్యంత ప్రాముఖ్యత కలది ?

(1) చెక్‌లిస్ట్
(2) రేటింగ్ స్కేల్
(3) పోర్ట్ ఫోలియో
(4) ఇంటరాక్షన్

**SPACE FOR ROUGH WORK**

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్- పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***